జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 13 జూలై 2025
పేజీలు : 13



# వాహనాల ఫిట్నెస్ పక్కాగా నిర్ధారించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్

నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో ప్రమాదాలు చేసేవారి లైసెన్స్ రద్దు యోచన

రాష్ట్రవ్యాప్తంగా 8 కోట్లతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్.. మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి

దండంపల్లి వద్ద ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



# స్థల సేకరణ చేస్తే.. భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తాం!

బిసి వసతి గృహాలు, గురుకులాలకు నూతన భవనాలు

గీత కార్మికుల సంక్షేమం కోసం ఈత,తాటి వనాలు పెంచాలి

జిల్లా కు మరో 10లక్షల కాటమయ్య రక్షణ కిట్లు

నార్కట్పల్లి డిపో ను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తాం

ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం




4



ప్రాజెక్టులు అంటే కాంగ్రెస్...

# కమిషన్లు అంటే బిఆర్ఎస్

నీ పాలనలో అన్ని నేరాలు-ఘోరాలే.

ఇసుక దందా, దళిత బంధు తో కోట్లాది రూపాయలను కొల్లగొట్టింది నీవు

గాదరి కిషోర్ కుమార్ పై ధ్వజమెత్తిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు  వెంకన్న యాదవ్



3

# చెలరేగిపోతున్న మట్టిమాఫియా

అక్రమంగా ఎర్రమట్టి రవాణా

పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ, అధికారులు..

# తండ్రి మాటిచ్చాడు..కొడుకు తీర్చాడు..!

## 85 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ

## ప్రతి ఊరికి లింకు రహదారి ఏర్పాటుకు కృషి చేస్తా : ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి





**హాలియా,జూలై12(ప్రజా జ్యోతి) :** నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి కుందూరు జానారెడ్డి కలను తనయుడు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తీర్చాడు.శనివారం మండలంలోని హజారిగూడెం గ్రామంలో 85 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో 2008 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి రాష్ట్ర హెూం శాఖ మంత్రి కుందూరు జానారెడ్డి భూమిని కొనుగోలు చేసి నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చాలని చూసిన అనివార్య కారణాలవలన పంపిణీ చేయడం జరగలేదని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు అధికారంలో ఉండి నిర్లక్ష్యం కారణంగా పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలని నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తానాని హామీ ఇచ్చారు.మొదటి విడతగా నియోజకవర్గ పరిధిలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వాటిని అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నామని చెప్పారు.ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు తావు లేవని తేల్చి చెప్పారు.అర్హులై ఉండి ఇల్లు రాని మిగిలిన లబ్ధిదారులు నిరుత్సాహపడవద్దని మరో విడుతలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అందుతాయని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేసిన 85 మందికి మలి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇండ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు వారి కాలనీకి జానా రెడ్డి పేరు పెడతామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఊరికి లింకు రహదారి ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి వచ్చే ఎన్నికల్లో ఓటు అడుగుతానని శపథం చేశారు.కార్యక్రమం తదనంతరం వీర్లగడ్డ తండాలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకుడు రాజా రమేష్ యాదవ్,తాహాసిల్దార్ యం.రఘు, ఆర్ ఐ.నవీన్ కుమార్,మాజీ ఎంపీటీసీ రావుల రాంబాబు,పిఎసిఎస్ చైర్మన్ రిక్కల సుధాకర్ రెడ్డి,రావుల శ్రీనివాస్ యాదవ్,కుంటి గొర్ల శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్,మార్కెట్ డైరెక్టర్ షేక్ గౌస్,చేరుపల్లి ముత్యాలు,షేక్ అన్వరుద్దీన్ నకిరేకంటి సైదులు మాదిగ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మందుల సామేలు పై విమర్శలు చేయడం తగదు

## నియోజకవర్గంలో 1400 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు.

## కెసిఆర్, కేటీఆర్ మెప్పు కొరకే కిషోర్ .. విమర్శలు.



**తుంగతుర్తి, జులై 12,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గంలో 1400 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు సాగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుపై అసత్య ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కళ్ళుండి అభివృద్ధి చూడలేని కబోది అని తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కెసిఆర్, కేటీఆర్ మెప్పు కొరకే గాదరి కిషోర్ అభివృద్ధి జరుగుతున్న నేడు తప్పుడు మాటలు మాట్లాడడం అతని వివేకానికి నిదర్శనమని అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో 45 కోట్ల నిధులతో 100 పడకల దవాఖాన అభివృద్ధి సాగుతున్నది. తిమ్మాపురం కోడూరు కొమ్మల సంఘం మీదుగా వెంకేపల్లి వరకు బ్రిడ్జితో సహా 32 కోట్లతో అభివృద్ధికి నిదర్శనం అన్నారు.గడిచిన 30 సంవత్సరాల కాలంలో ఏ ఎమ్మెల్యే చేలేని పనిని వెంబటిలో దళిత వీధుల్లో ఐటెన్షన్ వైర్లు మార్పించిన ఘనత మందుల సామేలు దక్కిందని అన్నారు. తుంగతుర్తి నుంచి రావులపల్లి ఎక్స్ రోడ్డు వరకు 13 కోట్ల నిధులతో నేడు రోడ్డు నిర్మాణ పనులకు కొనసాగుతున్నాయి. నీవు వెంపటి నుండి గొట్టిపర్తికి పోయేటప్పుడు వెళ్లే రహదారి పనులు కనబడుట లేదా అని విమర్శించారు. ఉద్యమ నాయకుడు దళిత బిడ్డ దళిత ఎమ్మెల్యే మందుల సామేలుపై నీ విమర్శలు చేయడం తగదన్నారు. అక్రమ ఇసుక దోపిడీ, డబ్బు సంపాదన కొరకు ఏకంగా రైతులనే చంపిన చరిత్ర నీదని అన్నారు. ముఖ్యమంత్రి ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేస్తే నిన్ను రానున్న రోజుల్లో గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈనెల 14న తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి వెనకబడుతున్న తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం వస్తున్నారని ప్రత్యేక నిధులు రానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# వంగపల్లి పద్మకు తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారం

## సామాజిక సేవారంగంలో తెలుగు వెలుగు పురస్కారం



**కోదాడ టౌన్, జూలై 12( ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వంగపల్లి పద్మ కు భారతరత్న పీవీ నరసింహారావు తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారం వరించింది. శనివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభ కళావేదికలో పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సాహితీ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు పోలోజు రాజకుమార్ చార్యులు చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. గత పది సంవత్సరాలుగా ఉద్యోగ సామాజిక సేవా రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ తనకు ఈ అవార్డును అందించినట్లు వంగపల్లి పద్మ తెలిపారు. కాగా పురస్కారం రావడం పట్ల కోదాడ పట్టణ ప్రముఖులు, తోటి ఉద్యోగులు హర్ష వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# నేటి సమాజానికి తీరని లోటు



**చిలుకూరు జూలై12(ప్రజా జ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డ నారాయణరావు మరణం సమాజానికి తీరని లోటు అని రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. శనివారం నారాయణ రావు నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిజపు భావజాలాన్ని ప్రజలకు తెలియజేస్తూ వారిలో చైతన్యాన్ని కలిగిస్తూ ఎన్నో సమస్యల పరిష్కారానికి పునాదులు వేశారని, నేటి యువత, నారాయణరావు జీవితాన్ని మార్గదర్శకత్వంగా స్వీకరించి రాజకీయ పునాదులు నెలకొల్పాలని ఆకాంక్షించారు. వారి వెంట సిరికొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ ఉన్నారు.

# తహసిల్దార్ ఆఫీసులో రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**రామన్నపేట జూలై 12 (ప్రజా జ్యోతి)** రామన్నపేట తాసిల్దార్ కార్యాలయం శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించి రికార్డులను పరిశీలించినారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట తాసిల్దార్ లాల్ బహుదూర్, డిప్యూటీ తహసిల్దార్ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, ఆర్ఐ రాజేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డ నారాయణరావు మృతి బాధాకరం

కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు.



**చిలుకూరు జులై 12 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ప్రముఖ సిపిఐ సీనియర్ నాయకుడు, నల్గొండ జిల్లా నుంచి రజాకారులను తరిమికొట్టిన యోధుడు దొడ్డ నారాయణరావు మృతి బాధాకరమని కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు తెలిపారు. శనివారం నారాయణరావు మృతి పట్ల చిలుకూరులోని వారి నివాసానికి వెళ్లి ఆయన మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తుది శ్వాస వరకు ఆదర్శంగా జీవించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మృతి సమాజానికి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, కార్యదర్శి యలమందల నరసయ్య, ఉమ్మడి జిల్లా నాయకులు పైడిమరి వెంకటనారాయణ, ఆవుల రామారావు, తోట శీను, కనగల నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ లు కోటేశ్వరరావు,వెంకట్ రెడ్డి, కోశాధికారి బాబా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## హాలియాలో పిఎన్ బి ప్రారంభం



**హాలియా,జూలై12(ప్రజా జ్యోతి) :**
మండలంలోని ప్రజలతోపాటు చుట్టుపక్క మండలాల గ్రామీణ ప్రాంత ప్రజలకు తమ బ్యాంక్ ద్వారా మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్,శాఖను హాలియాలో ఏర్పాటు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. పరమశివం అన్నారు. శనివారం బ్యాంకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై పిఎన్ బి వ్యవస్థాపకుడు కేసరి లాలా లజపతిరాయ్ చిత్రపటంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎస్బిఐ తరువాత రెండవ అతిపెద్ద బ్యాంక్ గా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఉందని ఈ బ్యాంకు ద్వారా డిజిటలైజేషన్ లో ప్రథమ స్థానం ఉందన్నారు.దేశవ్యాప్తంగా 200 ప్రదేశాలలో అవుట్రీట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.తమ బ్యాంకు ద్వారా మెరుగైన సేవలను అందిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోనల్ హెడ్ సునీల్ కుమార్ చుగ్, హైదరాబాద్ సర్కిల్ హెడ్ అరవింద్ కల్రా,జనరల్ సెక్రటరీ జి వెంకన్న, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి,జే. నాని కిషోర్,తీగల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు అంటే కాంగ్రెస్...
# కమిషన్లు అంటే బిఆర్ఎస్

**తుంగతుర్తి (తిరుమలగిరి), జులై 12, (ప్రజా జ్యోతి)**



తుంగతుర్తి నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి వస్తున్న మా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు మందుల సామెలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఖబర్దార్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న హెచ్చరించారు. శనివారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... నీ పదేళ్ల పరిపాలనలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిందని ధ్వజమెత్తారు. ఇసుక దందా, భూదందా దళిత బందు దందా లతో కోట్లాది రూపాయల కొల్ల కొట్టిన నీవు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత లేదని వండిపడ్డారు.గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు పరిధిలో 51 వేల ఓట్ల తో నిన్ను రాజకీయ ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించారని అన్నారు. ప్రాజెక్టులు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం, కమిషన్లంటే బిఆర్ఎస్ తెలియజేస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమ ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న మా నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో ఎక్కడ తిరగనియ్యం అని అన్నారు. మీ హయాంలో నియోజకవర్గంలో ఏ ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు వచ్చిందా..? ఏ ఒక్కరికైనా ఇందిరమ్మ ఇల్లు వచ్చిందా..? చెప్పాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా పాలనలో రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తున్నాడనీ తెలిపారు. భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడ కూడా సన్నబియ్యం ఇవ్వడం లేదనీ,మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు సన్న బియ్యం ఇచ్చిన ఘనత మాదే అని అన్నారు. ఇప్పటికైనా మా నాయకులపై చేసినానుచిత వ్యాఖ్యలకు బెషరత్ గా క్షమాపణ చెప్పాలని, లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

# చెలరేగిపోతున్న మట్టిమాఫియా

**చౌటుప్పల్, జులై 12 ( ప్రజా జ్యోతి )**

అక్రమంగా ఎర్ర మట్టి తరలింపు చౌటుప్పల్ మండల కేంద్రంలో యథేచ్ఛగా కొనసాగుతుంది. లింగోజీ గూడెం గ్రామ శివారు భూములలో ఈ వ్యవహారం అనునిత్యం కొనసాగుతూనే వుంది. మైనింగ్ డిపార్ట్ మెంట్, రెవెన్యూ డిపార్ట్ మెంట్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. రైతులు స్వంత పట్టా కలిగిన భూముల్లో కూడా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే రెవెన్యూ, మైనింగ్ డిపార్ట్ మెంట్ నుంచి అనుమతులు తీసుకోవలసి ఉంటుంది. కానీ, నిబంధనలను తుంగలో తప్పుతూ మట్టి దందాకు అలవాటు పడిన కొంతమంది మట్టి వ్యాపారస్తులు యథేచ్ఛగా ఎర్ర మట్టిని నూతన వెంచర్‌లకు, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.

**- అక్రమంగా ఎర్రమట్టి రవాణా..**

ఎర్రమట్టికి మంచి డిమాండ్ ఉండడంతో కొందరు అక్రమార్కులు మట్టి వ్యాపారం వైపు మొగ్గు చూపుతూ అక్రమంగా ఎర్రమట్టి రవాణా చేపడుతున్నారు. మట్టిని కాపాడాల్సిన మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో యథేచ్ఛగా ఎర్ర మట్టిని తరలిస్తున్నారు. మూడు ఎక్స్‌కవేటర్లన పెట్టి పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మట్టి తరలిస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్నారు. వాణిజ్య సముదాయాలు, ప్రైవేట్ భవనాలు, రియల్ వెంచర్స్, షాపింగ్ కాంప్లెక్స్, గోదాం నిర్మాణాలకు తరలిస్తూ.. టిప్పర్‌కు రూ. 5వేల నుంచి రూ. 7వేల వరకు వసూలు చేస్తున్నారు.



**- పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ, అధికారులు..**

**అక్రమ తవ్వకాలను అడ్డుకోవా ల్సిన మైనింగ్, అధికారులు** ఏమి తెలియనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు నిలిపిస్తున్నాయి. అక్రమ మట్టి దండ ముఠాకు పరోక్షంగా సహకార అందిస్తూ అధికారులు మామూలు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు మాత్రం ఏమి తెలియనట్టు వివరిస్తున్నారని మండల కేంద్రం లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి.

## ఈనెల 14న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కోదాడకు రాక




**కోదాడ టౌన్, జూలై 12( ప్రజా జ్యోతి):** ఈనెల 14వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పోలింగ్ బూత్ నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రబారి రాజమౌళి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, హనుమంతరావు, ఒరుగంటి కిట్టు, జిల్లా జనార్ధన్ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# స్థల సేకరణ చేస్తే..
# భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తాం....!







**నల్లగొండ జులై 12,(ప్రజా జ్యోతి ప్రతినిధి):** అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ వసతిగృహాలు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు స్థల సేకరణ చేస్తే భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పోన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవర ణలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్ల భవనాల నిర్మాణానికి జిల్లాల వారీగా స్థలసేకరణ చేసి ప్రతిపాదనలు పంపించా లని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నల్గొండ జిల్లాలో 32 బి సి సంక్షేమ పాఠశాలలు,కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఉండగా సుమారు 30 అద్దె భవనాల్లోనేనడుస్తున్నాయని, వీటన్నిటికి పక్కా భవనాలు నిర్మించేందుకు వెంటనే స్థలాలు చూసి ప్రతిపాదనలు పంపించాలన్నారు. కులవృత్తులను కాపాడటంలో భాగంగా ఈ సంవత్సరంరాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఈతచెట్లు, 5 లక్షల తాటి చెట్లను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని, అలాగే కాటమయ్య రక్షణ కిట్లను ఉమ్మడి నల్గొండ జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉమ్మడి నల్గొండ జిల్లాకు మరో 10 వేల రక్షణ కిట్లుఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రహదారి భద్రత లో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇదివరకే నల్గొండ దృష్టి పేరుపై మంచి కార్యక్రమాలు నిర్వహించారని, వీటిని వీటిని కొనసాగిస్తూ, అన్ని పాఠశాలలు ,కళాశాలల్లో రోడ్డు భద్రత క్లబ్బులను ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విద్యార్థుల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 195 కోట్ల మంది మహిళలు 6500 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసీలో 3035 కొత్త ఉద్యోగాలు ఇచ్చామని, హైదరాబాదులో కాలుష్యం తగ్గించేందు కుగాను ఎలక్ట్రిక్ బస్సులనునడుపుతున్నామని, త్వరలోనే 2,800 బస్సులు హైదరాబాద్లో తిరిగే ఏర్పాటు చేస్తున్నా మని, నల్గొండ జిల్లాకు 77 ఈవి బస్సులనుమంజూరు చేయగా, శనివారం సుమారు 40 బస్సులను ప్రారంభించడం జరిగిందని, మంత్రి వెల్లడించారు. నిజాం కాలం నాటి నార్కెట్పల్లి బస్ డిపోను దత్తత తీసుకొని డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తామని, వారం, పది రోజుల్లో రూటింగ్ ను సెట్ చేస్తామని, నార్కెట్పల్లి డిపోలో బస్సులను మూడింతలు పెంచి వారసత్వ సంపాదన కాపాడుతామని హామీ ఇచ్చారు. రానున్న కాలంలో పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ లో ఎలక్ట్రిక్ వాహనాల పద్ధతిని అమలు చేయను న్నమని, అలాగే ఎలక్ట్రిక్




వాహనాలు కొన్నవారికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదని చెప్పారు. రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే నిర్ణయం తీసుకొనున్నామని, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ లు చేయనున్నామని చెప్పారు. జిల్లా అటవీశాఖ, డిఆర్డిఓ, బీసీ సంక్షేమ శాఖలు సంయుక్తంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఈత, తాటివనాలను పెంచాలని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ ,మిర్యాలగూడ, నార్కెట్పల్లి బస్సులను పెంచాలని, బీసీ సంక్షేమ హాస్టల్లు, భవనాల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ,నకిరేకల్ బస్ డిపోను పటిష్టం చేయాలని కోరారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని, ముఖ్యంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు వేగం కన్నా ప్రాణముఖ్యం అనే నినాదాలను ప్రతి వాహనం వెనుక తప్పనిసరిగా రాయించాలని ,డ్రైవింగ్ లైసెన్సులను ఇచ్చే సమయంలో కఠినంగా ఉండాలని ,తప్పనిసరిగా వ్యక్తులు లేకుండా లైసెన్స్ ఇవ్వవద్దని, దండు మల్కాపూర్ లోని ఫిట్నెస్ సెంటర్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని, మన ఊరు- మనబడి కింద చేపట్టిన పాఠశాల ,సంక్షేమ వసతి గృహాలను పూర్తిచేసి వినియోగం లోకి తేవాలని, అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టల్ భవనాలు, ప్రభుత్వ భవనాలను ఇవ్వాలని, దీనివలన అద్దె బాధ తప్పుతుందని అన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కొండూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ డిగ్రీ కళాశాల భవనం మార్చాలని, బీసీ సంక్షేమ హాస్టల్ కు మరమ్మతులు చేయించాలని, తన నియోజకవర్గం లోని కొన్ని రూట్ లకు కొత్త బస్సులను మంజూరు చేయాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పాత రోడ్లలోని పలు బస్సులను రద్దు చేయడం జరిగిందని ,వాటన్నిటిని పునరుద్ధరించాలని, మిర్యాలగూడలోని బీసీ సంక్షేమ హాస్టల్ ను మార్చాలని కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నకిర్ కల్ నియోజకవర్గం బస్సులుపెంచాలని, ముంబై బస్సును పునరుద్ధరించాలని, అలాగే చిట్యాల బస్సు పునరుద్ధరించాలని, కేతేపల్లి మండలం మూసి గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రవాణా, బీసీ సంక్షేమ వసతి గృహాల విషయంలో జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో ఆరు రాష్ట్ర రహదారులు, ఒక జాతీయ రహదారి ఉందని, రహదారి భద్రతలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించామని, మారముల ప్రాంతాలకు ప్రత్యేక రూట్లను ఏర్పాటు చేయనున్నామని, ఈ సంవత్సరం ఈత ప్లాంటేషన్ పై ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నామని, కొన్ని హాస్టళ్లు 80% పూర్తయ్యాయని, నిధులు లేమీవల్ల ఆగిపోయాయని, వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ బస్సుల నిర్వహణ ,కాటమయ్య రక్షణ కిట్లు ,బీసీ సంక్షేమ వసతి గృహాలు, మహాత్మ జ్యోతిబా పాఠశాలల పై వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ రహదారి భద్రతపై తెలియజేయగా, జిల్లా ట్రాన్స్పోర్ట్ ఉప కమిషనర్ వాణి తమ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కీట్లను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రులు, శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కార్యాలయ అవరణంలో వనమహోత్సవం కింద మొక్కలను నాటారు.

# ఎస్సీ బాలుర వసతిగృహంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**రామన్నపేట: :జులై 12( ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని వండిన భోజనాన్ని పరిశీలించారు. ప్రతి రోజు సాయంత్రం స్నాక్స్ పెట్టడం లేదని విద్యార్థులు చెప్పగా ప్రతిరోజు సాయంత్రం స్నాక్స్ విద్యార్థులకు పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకి కొత్త స్కూల్ డ్రెస్ లు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. వసతిగృహం లో ఉండే బాత్ రూమ్ డోర్స్ సరిగా లేవని , ఫాన్స్ తిరగటం లేదు అని విద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. కలెక్టర్ వెంటనే స్పందించి వాటిని రిపేర్ చేయిస్తా అని విద్యార్థులకు చెప్పారు.ఆడుకోవడానికి కూడా గేమ్స్ కిట్ కావాలి అని కోరడంతో క్యారంబోర్డు లు,చెస్ బోర్డ్స్,వాలీబాల్ పంపిస్తాను అని విద్యార్థులకు చెప్పడం జరిగింది. హాస్టల్ లో మంచి నీటి ఫిల్టర్ పనిచేయడం లేదని తెలుసుకొని వెంటనే మరమత్తులు చేయించాలని వార్డెన్ కి తెలిపారు. హాస్టల్ ఉండే కోమల్ అనే విద్యార్థి పుట్టిన రోజు అని తెలుసుకొని చాక్లెట్లు ఇచ్చి విద్యార్థి చేత హాస్టల్ విద్యార్థులు అందరికీ చాక్లెట్స్ పంచి పెట్టడం జరిగింది. మీహాస్టల్లో కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తానని మీరు బాగా కష్టపడి చదువుకోని ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉన్నత స్థాయిలో ఉంటే మీ తల్లిదండ్రులు సంతోషిస్తారని అన్నారు. ఈ సంవత్సరం 10 వ తరగతిలో మంచి మార్కులు సాధించిన వారికి సైకిల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని, మంచి మార్కులు తెచ్చు కున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం చేయడం కూడా జరుగుతుందన్నారు .అందుకే ఇప్పటినుండి మీరంతా మంచిగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాను ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయండి

**వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ గడ్డం కాశీం**

**హుజూర్ నగర్ జూలై 12 (ప్రజా జ్యోతి)**

ఈనెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలోగాలి వీరయ్య, వీరభద్రమ్మ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి గడ్డం కాసిం అన్నారు. శనివారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో టౌన్ హాల్ లోని ఇంద్రాల పిచ్చయ్య, పునుగుపాటి లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 4016నుండి 6016 పెంచాలని అదేవిధంగా ఆసరా పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికులకు 2016 రూపాయల నుండి 4016 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సు కు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ హాజరు హాజరు కానున్నారు అని మండల చేయిత పింఛన్ దారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని




తెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, సీనియర్ నాయకులు కాలం శ్రీనివాసరావు, నాయకులుబంటు పుల్లయ్య గౌడ్, వల్లెపు రూప రాణి, ఇసాక్, చేజర్ల వెంకటేశ్వర్లు, చింత్రాల వెంకటేశ్వర్లు, బసవోజు నాగ చారి, తారాబాయి, కంకణాల వీరలక్ష్మి, ఉండేటి ప్రశాంతి, బంగారు రామకృష్ణ , హుస్సేన్, నరసింహా రావు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

**అనంతగిరి, జులై12( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చనుపల్లి సబ్ స్టేషన్ లో 11 కెవి త్రిపురారం ఫీడర్ మీద చెట్టుకొమ్మలు తొలగించే కార్యక్రమం గురించి జూలై 13 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు త్రిపురారం గ్రామానికి మరియు వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున ప్రజలందరూ సహకరించగలరని అనంతగిరి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు



## చేయూత పెన్షన్ దారు జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

### కార్యదర్శి రావి స్నేహలత చౌదరి



**అనంతగిరి,జూలై 12( ప్రజా జ్యోతి):** చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సులను విజయవంతం చేయాలని వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి రావి స్నేహలతా చౌదరి పిలుపునిచ్చారు శనివారం మండల కేంద్రంతో పాటు ఖానాపురం,వెంకట్రాంపురం, అమీనాబాద్ గ్రామాలలో ఒంటరి మహిళా,చేయూత, వృద్ధాప్య పింఛన్ దారులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 14 వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో వికలాంగుల పోరాట హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అమీనాబాద్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు దేవపంగు రవి,పాపారావు,ఉపేంద్రమ్మ మేరమ్మ,సత్యవతి, మహాలక్ష్మమ్మ, సోమమ్మ తదితరులు పాల్గొన్నారు

## సోమవారం ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట కలెక్టరేట్,జులై 12(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లాలో సోమవారం తిరుమలాగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం ప్రకటనలో తెలిపారు.అధికారులు అందరూ ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనాల్సి ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలందరూ దీనిని దృష్టిలో పెట్టుకుని సోమవారం రావొద్దని సూచించారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి



**హాలియా,జూలై12 (ప్రజా జ్యోతి) :** ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని పేరూరు గ్రామంలో శ్రీ స్వయంభు సోమేశ్వర దేవాలయం అభివృద్ధికి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి రూ.1 కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. పురాతనమైన శివాలయానికి పూర్వ వైభవం తెచ్చేందుకు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి లు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు రాజా రమేష్ యాదవ్,చేరుపల్లి ముత్యాలు,మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,గోలి జగన్,రిక్కల సుధాకర్ రెడ్డి,మజాహర్ మోహినిద్దీన్,కరెడ్ల నరసింహ,షేక్ అన్వరుద్దీన్, బొంగరాల యేసు రాజు,ఆలయ కమిటీ సభ్యులు దుండిగళ్ళ నరసింహ,ఆంగోతు పాండు, ఎడవల్లి సునీత,చేన్నబోయిన శ్రీనివాస్,కొండోజు సైదాచారి, జానపటీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల ఫిట్నెస్ పక్కాగా నిర్ధారించేందుకు

# ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్







**నల్లగొండ, జులై 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** వాహనాల ఫిట్నెస్ను పక్కగా తేల్చేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ లుఉపయోగపడతాయని, నిర్లక్ష్యంతో పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం, వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని అన్నారు. మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది కచ్చితంగా నిర్ధారిస్తుంద న్నారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్, పాలసీని తీసుకువచ్చామని, ఏటీసీ వల్ల ప్రతి వాహనం వాహన సారధి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారధిలో భాగస్వామ్యం చేశామన్నారు. ట్రాఫిక్ అవగాహనలో భాగంగా ట్రాఫిక్ అవేర్నెస్ క్యాంపుల నిర్వహణ, పాఠశాలల్లో విద్యార్థులకు క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లను ఆటోమేటిక్ గా నిర్వహించి ఆ టెస్ట్ లో పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామ న్నారు. పాశ్చాత్య దేశాల మాదిరిగానే తెలంగాణలో సైతం ఎవరైనానిబంధనలు అతిక్రమించితే జరిమానా విధించడమే కాకుండా, పొరపాటున వాహన ప్రమాదం చేసినట్లయితే అవసరమైతే వారి లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు. వాహన యజమానులు వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నామని అన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనా లు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వలన 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణంచేశారన్నారు. నల్గొండ జిల్లాకు 70 ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వగా, 10 బస్సులు నార్కెట్ పల్లికి, తక్కినవి ఇతర ప్రాంతాలకు తిప్పను న్నట్లు వెల్లడించారు. నార్కెట్ పల్లికి 80 కొత్త బస్సులు కావాలని, అలాగే నార్కెట్పల్లి కి నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రి కి విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకా శం ఉందని, ప్రమాదాల నివారణలో భాగంగా నల్గొండజిల్లాలో ఆటోమే టెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున ఏటీసికి అవసర మైన సహకారం ఇస్తామని తెలిపారు. జిల్లా ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ శ్రీవాణి మాట్లాడుతూ మాన్యువల్ గా కాకుండా మిషన్ ద్వారా వాహనాలను పరీక్షించే అవకాశం ఏ టి సి ద్వారా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రవాణా శాఖ కమిషన్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీవో మోహన్ రెడ్డి, ఆర్టిఓ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాపు సామాజిక వర్గనీతో పాటు తొలగించిన 27 కులాలను

## త్వరగా బిసి జాబితా లో చేర్చాలి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర తూర్పు కాపు సంఘం మరియు 27 కులాల జేఏసి ఉపాధక్షులు మ టిపిసిసి లేబర్ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మి నారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటికి మొత్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బిసి జాబితాలో తూర్పు కాపు సామాజిక వర్గం తో పాటు తొలగించిన 27 కులాలు ఉండేవి గత కె సి ఆర్ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసి వారి రిపోర్ట్ ఆధారంగా 27 కులాలను బిసి జాబితా నుండి తొలిగించింది, తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో అత్యధికంగా వలస వచ్చిన వారు ఉన్నారు గత కె. సి.ఆర్. ప్రభుత్వనీ నిర్ణయాల వల్ల తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాల వారు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వారు సామాజికంగా, ఆర్థికంగా ఎక్కువ శాతం వెనుకబడి ఉన్నారు విద్య, ఉపాధి, రిజర్వేషన్లకు, ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు అర్హులుగా ప్రయోజనాలను పొందాలంటే తిరిగి తొలగించిన 27 కులాల వారిని బిసి జాబితాలో చేర్చాలి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిసి కమిషన్ కి కూడ 27 కులాల,జె ఏ సి ఆధ్వర్యంలో 27 కుల సంఘాల ప్రతినిధులతో కలిసి వినతి పత్రాలు కూడ అందజేశాము దీనికి బిసి కమిషన్ విచారణ చేసి అభిప్రాయ సేకరణ దాదాపు పూర్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ జనతానగర్ చిత్తరమ్మా గుడి దగ్గర జరిగిన బహిరంగ సభ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధికంగా నివసించే తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాలను తిరిగి బిసి జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినందున వారు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయింది

## మాదక ద్రవ్యాలపై

## ఉక్కుపాదం మోపుతాం

### కల్తీ కల్లు ఘటన బాధాకరం : మంత్రి జూపల్లి

**వికారాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, తదితరులు పాల్గొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ హైదరాబాద్ లోని బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కల్తీ కల్లు ఘటన చోటు చేసుకోవడం బాధాకరం. ఈ ఘటనకు బాధ్యులైన ఎక్సైజ్ అధికారిని సస్పెండ్ చేశాం . కల్లు దుకాణాలను సీజ్ చేయడం జరిగింది . నిందితులను వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు . కల్తీ కల్లు ఘటనలను ఉపేక్షించేది లేదని అన్నారు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. వీటికి ఫుల్ స్టాప్ పెట్టాల్సిన అవసరం ఉంది . దీన్ని అరికట్టడానికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది . గౌడ సోదరుల సంక్షేమం, జీవన ఉపాధి కోసం పెద్ద ఎత్తున ఈత, తాటి చెట్లను నాటే కార్యక్రమం చేపడుతాం .ప్రభుత్వ స్థలాల్లో, కాల్వ గట్లపై ఈత, తాటి చెట్లను నాటుతాం. సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదించి ఎక్సైజ్ శాఖకు అదనపు నిధులు కేటాయించాలని కోరతాం . ఈత, తాటి ఉప ఉత్పత్తులైన నీరా లాంటి వాటి విక్రయాలకు ప్రోత్సాహాన్ని అందిస్తాం. మాదక ద్రవ్యాలు జీవితానికి, సమాజానికి ప్రమాదకరం. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం.త్వరలోనే రాష్ట్రస్థాయి సమీక్ష నిర్వహిస్తాం. నిందితులపై కేసులు నమోదు చేసి, రిమాండ్ కు పంపి చేతులు దులుపుకోవడం ఒక్కటే సరిపోదని అన్నారు.